# బైబిలుకు గల అధికారం

మన పఠనం దాదాపుగా ముగిసినట్టే. ఇంతవరకు, బైబిలు దైవ ప్రేరేపణ అనే దాని మీద ఒత్తి పలకడం జరిగింది, అయితే దైవ ప్రేరేపణ గ్రంథం అధికారాన్ని స్థాపిస్తుంది. గనుక, చివరి పాఠం అధికారాన్ని నొక్కి చెప్పుతోంది.

## "వాక్యమును బోధింపుము"

రోమా చెరసాలనుండి మరణం ఎదుర్కొనబోయే పరిస్థితిలో ఉండి పౌలు యిచ్చిన లేక అప్పగించిన ఆజ్ఞకంటే అధిక శుభప్రధమైనది లేదు. సువార్తయందు తన ప్రియ కుమారుడైన తిమోతి సముద్రానికి అవతల ఎఫెసులో నిలిచియుండగా ఈ బాధ్యత అప్పగించబడింది. "పౌలు … వృద్ధుడను" (ఫిలేమోను 9) అన్నప్పటినుండి అయిదు సంవత్సరాలు దాటి, అపొస్తలుడు అరవైఏడు సంవత్సరాలవాడు. ఆ వృద్ధుని శరీరం మీద ప్రభువైన యేసు యొక్క ముద్రలు ఉన్నాయి (గలతీ. 6:17). ఆ ముద్రలలో, తిమోతి స్వగ్రామమైన లుస్త్రలో రాళ్లతో కొట్టబడిన గీతలుండవచ్చు, వాటిని గూర్చి ఆ యువకుడు ఎరిగియే ఉన్నాడు (అపొ. 14:19; 2 తిమోతి 3:11).

ఒకటికంటే ఎక్కువైన కారణాలను బట్టి, తిమోతి తన వద్దకు రావాలని అతడు కోరుకొంటున్నాడు. తన మరణ శాసనమును బట్టి మరల మరల విన్నపం చేయడం కుదరదు.[1] వసంతకాలంలో శిరచ్ఛేదనం చేయబడేలా నిర్ణయించబడింది. పౌలు చివరి శీతాకాలం అతని ఎదుటవున్న చల్లని, చెమ్మగా ఉన్న చెరసాల గదిలో గడపాలి. స్నేహితుల వద్దనుండి కలిగే సహాయం మీద బందీలు ఆధారపడి ఉన్నారు (2 తిమోతి 1:16, 17), త్రోయలో కర్పువద్ద విడిచి వచ్చిన అంగీ (గ్రీకు: *phailones*) పౌలుకు అవసరమయ్యింది (2 తిమోతి 4:13). అందువలన, "శీతాకాలము రాకమునుపు నీవు వచ్చుటకు ప్రయత్నము చేయుము" అని తిమోతికి చెప్పవలసి వచ్చింది. (2 తిమోతి 4:21).

ఏదియేలాగున్నా, తిమోతిని తన వద్దకు రమ్మనడంలో ప్రధాన కారణం, ఆ యౌవన హృదయంలో హత్తుకునేలా ఏదో విషయాన్ని ఉంచడానికే. నమ్మదగిన తన విద్యార్థిని ముఖాముఖిగా కలిసికొనే అవకాశం ఉంటుందో లేదో ఎరుగలేని అపొస్తలుడు, ఆ సువార్తికుని అంతరంగంలో: **వాక్యమును ప్రకటించుము** అనే విషయాన్ని ముద్రించడానికి గాను ఈ ఉత్తరం వ్రాయ నిర్ణయించుకున్నాడు.

"వాక్యమును ప్రకటించుము" అనేదే పౌలుకు గంభీరమైన విషయంగా ఉండి యుండవచ్చు (2 తిమోతి 4:2). మరణ దండనకు లోనైయున్న ఖైదీకి కలిగిన ఆత్మల రక్షణను గూర్చిన వాంఛను తానెంతగానో ఆధారపడియున్న యువక సువార్తీకునికి అందించిన పలుకులు మరింత తీవ్రతను సంతరించుకున్నాయి. "దేవుని యెదుట" అది తిమోతికి అప్పగింపబడినట్టు చెప్తూతూ, ఈ ఆజ్ఞను యింకను తీవ్ర రూపంగా చిత్రించాడు (1 తిమోతి 6:13). సజీవులకును, మృతులకును తీర్పు తీర్చడంలో క్రీస్తు ప్రభువు కాంతిలో తన రాజ్యము యొక్క చివరి రాజరికపు బాధ్యతను (గ్రీకు: *epiphaneia*) నెరవేరుస్తాడన్న విషయాన్ని దీనితో చేర్చాడు. వాస్తవానికి "వాక్యమును ప్రకటించుము" అని చెప్పుటకు ముందుగా ఎఫెసీ సువార్తికుల దృష్టిని మళ్ళించడానికి పౌలు చెప్పగలిగిందంతా చెప్పాడు.

## "వాక్యము"నకు గల అర్థం

(గ్రీకు: *keruxon ton logon*, "వర్తమానాన్ని ప్రచురించు, సందేశాన్ని ప్రకటించు, వాక్యమును ప్రకటించు") అనే అర్థమిచ్చునట్టి ఆజ్ఞ జారీ చేయబడి, ఎఫెసులో అందింపబడి, తిమోతిచే చదువబడినప్పుడు, అతని మనస్సులోనికి ఏ ఉద్దేశం వచ్చియుంటుంది? *Keruxon ton logon* అని చదివినప్పుడు తిమోతికి ఏమి తోచియుండేదో? ఆనాడు – నేడు – అంత అర్జెంటుగా ప్రకటింపబడవలసిన "వాక్యమేదో?"

### సృష్టింపబడినదియు, భద్రపరచబడినదియునైన వాక్యమా?

విశ్వాన్ని ఉనికిలోనికి తెచ్చిన వాక్యము దృఢమైంది: "ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము" (హెబ్రీ. 11:3). సృజించెడి దేవుని వాక్యము నీటిలోనుండి భూమిని రూపించింది, ఆకాశాలను కలుగజేసింది. (2 పేతురు 3:5). "యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను. … ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్తన. 33:6–9).

"మహత్తుగల తన మాటచేత" సర్వమును నిలబెట్టుతూ నిర్వహించడంలో దేవుని మాట ఆదిలో సృష్టిని రూపించినట్టు, ఆ మాటలో బలమున్నట్టు స్పష్టమౌతుంది (హెబ్రీ. 1:3). "అదే వాక్యము" తీర్పు దినమున అగ్ని కొరకు భూమిని ఆకాశమును కూడా భద్రం చేసినట్టు చెప్పబడింది (2 పేతురు 3:7). సృజించి, భద్రపరచుతున్న ఆయన వాక్యము బలీయమైనదైయున్నా, తిమోతికి యిచ్చిన ఆజ్ఞలో దేవుని వాక్యమునందలి ఆ భాగాన్ని పౌలు సూచించినట్టు లేదు.

### పితరులకు యిచ్చిన వాక్యమా?

దేవుని వాక్యము ఆదాముకు, కయీనుకు, నోవహునకు యింకా అనేకమందికి చేరింది (ఆది. 2:16; 4:12; 6:14; 12:1). తిమోతికి ఆ సంగతులు తెలుసు (2 తిమోతి

3:15), కాని "వాక్యమును ప్రకటించు"మని పౌలు తిమోతికి రాసేటప్పుడు పాత నిబంధన పలుకులు అతని దృష్టిలో ఉన్నట్టు ఎట్టి రుజువును లేదు.

### ఇశ్రాయేలీయులకు యిచ్చిన వాక్యమా?

క్రింద లోయలలోనున్న ఇశ్రాయేలు జనసమూహాలకు వణకుతున్న సీనాయి శిఖరము నుండి భయకంపితులగు రీతిని దేవుని వాక్యము గర్జనం చేసింది (నిర్గమ. 20:1-19). తరువాత, నోటితో ప్రకటించిన దానిని దేవుడు తన వ్రేలితో వ్రాసి యిచ్చాడు (నిర్గమ. 31:18; 34:28, 29). దానికి తోడు, యితర విధులతోకూడిన గ్రంథాన్ని దేవుడు చెప్పాడు (నిర్గమ. 24:4; హెబ్రీ. 9:19). అటు రాతి పలకలును, గ్రంథమును యెహోవా వాక్కు కలిగినవైయున్నాయి (నిర్గమ. 35:1). కొండపైనుండి మోషే తెచ్చినదేదో అది హెబ్రీయులకు అధికార ప్రమాణమైయుండి, రక్తంచేత ప్రతిష్ఠింపబడింది. దానికి ఏదీ చేర్చకూడదు దానిలోనుండి ఏదియు తీసివేయకూడదు (ద్వితీయో. 4:2). మోషే ధర్మశాస్త్రాన్ని అంటే యెహోవా వాక్యమును తిరస్కరించేవాడు చావవలసియుంది (హెబ్రీ. 10:28). ధర్మశాస్త్రంలో వ్రాయబడిన దానిని కాకుండ, అంటే మోషే ద్వారా అనుగ్రహింపబడిన యెహోవా వాక్కు కాకుండ ఊహించి మాట్లాడేవాడెవడైనా, దైవ సత్యం లేకుండా మాట్లాడతాడు. ఏదియెలాగున్నా, ధర్మశాస్త్రంలోని దేవుని వాక్యం ఎంత ప్రాముఖ్యమైనా, తిమోతికి పౌలు ఆజ్ఞాపించినప్పుడు అది తన మనస్సులో ఉన్నట్టు ఏ సూచనా లేదు.

### వాక్యము వ్యక్తిగానా?

అలాగే, యోహాను 1:1లో ప్రత్యేకించి వాక్యము అనే అర్థంతో పౌలు యొక్క ఆజ్ఞ ఉన్నట్టు కన్పించదు: "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని వద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను" యోహాను 1:1లోని వాక్యము యేసు క్రీస్తు తప్ప మరెవ్వరూ కాదు. ఆయన, "శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" (యోహాను 1:14). తిమోతి క్రీస్తును ప్రకటించవలసిన సంగతి సత్యమైయుండగా (అపొ. 8:5 చూడు), 2 తిమోతి 4:2 యొక్క "వాక్యము" అనేది క్రీస్తును గూర్చిన సమాచారము లేక సందేశాన్ని తిమోతి ప్రకటింపవలసి ఉంటుంది. "వాక్యమైన" యేసును గూర్చిన వాక్యము అతడు ప్రకటింపవలసినవాడైయుంటాడు.

## వాక్యమును గూర్చిన "వాక్యము"

### రాజ్యమును గూర్చిన వాక్యము

క్రీస్తు శిష్యులుగా, పౌలు తిమోతిలు యిరువురును ప్రభువైన యేసు ప్రకటించిన దానిని ప్రకటిస్తారు. మార్కు 2:2లో "ఆయన వారికి వాక్యము బోధించుచుండగా" అని ఉంది. ప్రభువు సందేశము "రాజ్యమునుగూర్చిన వాక్యము" (మత్తయి 13:19). లయముకాని రాజ్యాన్ని దేవుడు స్థాపిస్తాడనే దానియేలు ప్రవచనాన్ని ప్రభువు ఎరుగును

(దానియేలు 2:44); ఆ రాజ్యాన్ని స్థాపించడానికి ఆయన పరలోకంనుండి వచ్చాడు. "ఇందు నిమిత్తము నేను పుట్టితిని, ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని" (యోహాను 18:37). "కాలము సంపూర్ణమైయున్నది, దేవునిరాజ్యము సమీపించి యున్నది" అని ఆయన ప్రకటించాడు (మార్కు 1:15). అలాగే, ఆయన పాలస్తీనా భూ భాగముల గుండా సంచరించుతూ, "వారి సమాజమందిరములలో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించు" చుండెను (మత్తయి 4:23). క్రీ. శ. 29కి దేవుని రాజ్యం ఎంతటి సమీపంగా ఉందంటే – "ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నా ననెను" (మార్కు 9:1).

నిజంగా, సిద్ధపరచుతున్న భావంతో, మూడు సంవత్సరాల ప్రభువు యొక్క పరిచర్య కాలంలో (క్రీ.శ. 27–30), ప్రభువైన యేసు, యోహానుల బోధచే ముంచడం పొందిన వారు (మత్తయి 3:1–6; యోహాను 4:1, 2) దేవుని రాజ్యములో జొరబడుచున్నారు (లూకా 16:16ను చూడు). ప్రభువు కొరకు సిద్ధపడుతూ (లూకా 1:17), దేవుని రాజ్యములోనికి నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించువారై యున్నారు (యోహాను 3:5). ఏదియెలాగున్నా, వాస్తవమైన భావంలో, పరలోకమందును భూమి మీదను ప్రభువు సర్వాధికారముపొంది, ఆరోహణుడై, సింహాసనముమీద ఆసీనుడగువరకు రాజ్యము నిజంగా స్థాపింపబడియుండలేదు (మత్తయి 28:18; అపో. 2:29, 30).

ప్రభువుచే ప్రకటింపబడిన రాజ్యము అసమానమైనది. అది ఈ లోక సంబంధమైనది కాదు, పరలోక సంబంధమైనది (యోహాను 18:36; మత్తయి 4:17): "పరలోక రాజ్యము సమీపమైయున్నది." దాని శక్తి ఇనుప ఆయుధముల మీదకాక, ప్రేమయొక్క బలముపై యుంది (మత్తయి 5:44). దాని స్థితి లేక ధోరణి అహంకారం కాదు, దీనత్వం (మత్తయి 5:5). దాని ఒత్తిడి పొందడం కాదు యివ్వడమే (మత్తయి 10:8). అది కన్పించేదో, తాకబడేదో కాదు, కాని అది మానవ హృదయాల్లో నివసించేది (లూకా 17:21; యోహాను 18:36ను చూడు). దాని సూత్రాలు కనికరము, సమాధానము, నీతి (మత్తయి 5:3–9). నిజంగా ఈ జీవితకాలం తరువాత అనుభవించబోయే పరలోక రాజ్యపు రుచియై ఉంటుంది.

రాజ్యము ఉనికిలోనికి వచ్చిన అసలైన సమయం ఖచ్చితంగా యేసు ఆరోహణం తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినం. ఆ దినమున, క్రొత్తగా కిరీటం ధరించిన రాజు, పరలోకమందు, తన తండ్రిచే "ఆనంద తైలముతో" అభిషేకింపబడ్డాడు (హెబ్రీ. 1:9). ఆయన పట్టాభిషేకం తరువాత ఆయన తొలి రాచకార్యము తన రాయబారులను, తన అపొస్తలులను, రాజ్యాధికారంతో ధరింపజేయుటకు ఉట్టిపడేలా పరిశుద్ధాత్మను పంపడం (అపో. 2:33; 2 కొరింథీ. 5:20). భూసంబంధులైన రాజులు రోములో ఏలుబడి చేయడంతో పాటు, "యేసు అను మరియొక రాజు" యొక్క అధికారాన్ని (అపో. 17:7) ఆ రాయబారులు భూదిగంతములవరకు చాటారు. పాపులు సంతోషంతో గౌరవింపబడిన క్రీస్తును గూర్చిన "వాక్యము"ను అంగీకరించినప్పుడల్లా (అపో. 2:41), వారు ముంచడం పొందారు. వేలకొలది మంది "వాక్యంచే" నడిపించబడినవారు (యాకోబు

1:18; 1 పేతురు 1:23, 24), నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించే కార్యాన్ని పూర్తిగావించడానికి నీటి మడుగుల యొద్దకు నడిపింపబడ్డారు (యోహాను 3:5).

ఎప్పుడు "ఆ వాక్యం" ప్రకటింపబడినా, (అపొ. 8:5), క్రీస్తు ప్రకటింపబడ్డాడు అది "దేవుని రాజ్యమును గూర్చిన" సువార్త ప్రకటనైయుంది (అపొ. 8:12). ముంచడం పొందిన సమయంలో, పాపులు అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల పొంది, దేవుని కుమారుని రాజ్య నివాసులుగా చేయబడ్డారు (కొలస్సీ. 1:13). భూమిమీద రాజ్యములో నమ్మకమైన సేవ జరిగించిన పౌరులు, అనేక హింసలు తట్టుకొని, శ్రేష్ఠమైన లోకంలోని, "దేవుని రాజ్యములో" ప్రవేశిస్తారు (అపొ. 14:22). ఈ విధంగా, "రాజ్యమును గూర్చి" (మత్తయి 13:19) యేసు ప్రకటించిన వాక్యమే "వాక్యము" అని పౌలు తిమోతికి యిచ్చిన ఆజ్ఞలో ఉన్నట్టు గోచరిస్తుంది. ఆ రాజ్యమునకు సంబంధించిన ప్రతిదీ తిమోతి ప్రకటనలో చేర్చబడవలసి యుంటుంది.

**క్రొత్త నిబంధన రచనలు**

రాజు పంపిన పరిశుద్ధాత్మ, మత్తయి, యోహాను, పేతురువంటి అపొస్తలులను సర్వ సత్యములోనికి నడిపించాడు (యోహాను 16:13). మార్కు, లూకా, యాకోబు మరియు యూదావంటి ప్రవక్తలను సైతం ప్రేరేపించాడు (అపొ. 13: 1, 2), మరియు తాను పలికిన మాటలన్నిటిలో పౌలును (1 కొరింథీ. 2:13) పరిశుద్ధాత్మ ప్రేరేపింపగా కనీసం (1 కొరింథీ. 14:37) పన్నెండు పుస్తకాలను వ్రాశాడు. పౌలు తిమోతికి ఈ ఆజ్ఞ యిచ్చేటప్పటికి (యోహాను వ్రాసిన వాటిని మినహాయించి) యివన్నీ వ్రాయబడ్డాయి. అప్పుడు, ఆ యువకుడు ప్రకటించడానికి వ్రాయబడిన సమాచారం ఎంతో హెచ్చుగా ఉంది. నిజంగా చెప్పాలంటే, క్రీ.శ. 96కి, సువార్త ప్రకటించేవారు తమ సమాచారాన్ని తెచ్చుకొనడానికి, "వాక్యము" క్రొత్త నిబంధన రూపంలో సువార్తికులకు అందుబాటులో ఉంది.

ప్రకటన గ్రంథంలోనుండేమి (ప్రకటన 22:18, 19), ఇరవైయేడు క్రొత్త నిబంధన రచనలలో మరి దేనినుండైనా చేర్చడానికిగాని, తీసివేయడానికిగాని భయపడే దైవజనుని యందు సరియైన స్వభావం కన్పిస్తుంది. క్రీస్తు బోధను విడిచి ముందుకు సాగే ప్రసక్తి లేకుండ అతడు తీర్మానించుకున్నాడు (2 యోహాను 9-11). "క్రీస్తు బోధ" అనేదాన్ని "క్రీస్తు దైవత్వాన్ని" గూర్చిన బోధగా భావించేవాడు ఆ రచనల ఉపదేశాన్ని అందుకోడానికి అడ్డు కలిగినవాడై ఉంటాడు. క్రీస్తు యొక్క దేవత్వంలో ఆయన అధికారం యిమిడి యున్నందున (మత్తయి 28:18; 1 పేతురు 3:22), బంధించడానికిని, విప్పడానికిని ఆ అధికారాన్ని ప్రభువు తన అపొస్తలులకు యిచ్చాడు (మత్తయి 16:19). అపొస్తలులు రాసారు లేక క్రొత్త నిబంధన రచనలకు ఆమోద ముద్రను వేశారు. బంధించడానికిని, విప్పడానికిని వారిలో ప్రతి ఒక్కరికి అధికారముంది, వారికి వెలుపల ఆ అధికారం ఎవరికిని లేదు. అపొస్తలుల బోధను నిరాకరించడం (అపొ. 2:42), క్రీస్తును నిరాకరించడమే ఔతుంది (లూకా 10:16; 1 యోహాను 4:6 చూడు). వారి వాక్యమే

క్రీస్తు వాక్యమయ్యింది, ఆయన వాక్యమే తీర్పు వాక్యమయ్యింది (యోహాను 12:48).[2]

మన ఆత్మలకు తీర్పు జరుగు ఆ దినమున ఉపయోగించబోయే గ్రంథాలు, బైబిలు పుస్తకాలే అనే సంగతి దానిని అనుసరిస్తుంది (ప్రకటన 20:12). వాటిలోనుండి మృతులు తమ క్రియలను బట్టి ప్రతిఫలం పొందుతారు. ఆకాశములును భూమియు గతించునేగాని, బైబిలు రచనలు లయముకానివైయుంటాయి (మత్తయి 24:35). నేడు "ఆయన కృపావాక్యము" (అపో. 20:32), దేవత్వముచే దాట శక్యముగానివిగా చేయబడిన ఇరవైయేడు పత్రాలు రాజ్య పౌరులకు క్షేమాభివృద్ధి కలిగిస్తూ పరిశుద్ధపరచబడిన వారందరిలో స్వాస్థ్యము అనుగ్రహించడానికి తక్కువ, ఎక్కువ కాని సమాచారం కలిగి ఉన్నాయి (అపో. 20:32).

## సువార్తను ప్రకటించడంలో చేర్చబడిన అంశాలు

ఇరవైయేడు రచనలును "దైవ ప్రేరేపితములుగా" యోగ్యత పొందినందున (2 తిమోతి 3:16), వాటిలో చర్చించబడిన ప్రతి అంశమును, దైవజనుడు సన్నద్ధుడైయుండి ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యుంది. తన పరిచర్య యొక్క అంతములో, ప్రయోజనకరమైనదేదియు నేను దాచుకొనలేదు అని మంచి మనస్సాక్షితో చెప్పగల సువార్తికుడు ధన్యుడు. నమ్మకమైన సువార్తికుడు దేవుని సంకల్పమంతయు ప్రకటించినవాడైయుండి, ఎవని నాశనము విషయమైనను నేను దోషిని కాదని (అందరి రక్తము విషయమై నేను నిర్దోషినియని) ప్రకటించువాడై ఉంటాడు (అపో. 20:20–27).

### బైబిలు యొక్క దైవ ప్రేరేపణ

ఈ పఠనమంతటిలో నొక్కి చెప్పినట్టు, బైబిలులో చేర్చబడి అతి ముఖ్యంగా దేవుని వాక్యము ప్రకటించడంలో నొక్కి చెప్పవలసింది, బైబిలు దైవ ప్రేరేపితమని. ఈ ప్రేరేపణ విలియమ్ షేక్స్పియర్ యొక్క నాటికలుకంటే, లేక జాన్ మిల్టన్ లేక ఆల్ఫ్రెడ్ టినిసన్ యొక్క పద్యాలకంటే ఏమాత్రం హెచ్చు స్థాయిలో లేనిదైయున్నట్టయితే, బైబిలు పూర్తిగా మానవ గ్రంథమైయుండి, అధికారంతో ప్రకటింప వీలుకానిదై ఉంటుంది. "మార్గం ఏర్పరచుకొనడం నరుల వశములోలేని కారణాన" (యిర్మీయా 10:23), మానవ నిర్మితమైన బైబిలు మానవ జాతికేమీ మేలు చేయలేదు. బైబిలు "ఒకని పాదములకు దీపమును వాని త్రోవకు వెలుగునైయుంటుంది" (కీర్తన. 119:105). ఇది పూర్తిగా మానవ వెలుగే అయ్యున్నట్టయితే, పాత, క్రొత్త నిబంధనలతో కూడిన అరవైయ్యారు పుస్తకాలపై ఉన్న నమ్మకాన్ని వదులుకోవలసి వస్తుంది.

ఈ రచనలను ఉనికిలోనికి తెచ్చే విషయంలో దాదాపు నలభైమంది లేఖకులు సహాయపడినా, వారి పనిలో లేఖకులను పర్యవేక్షణ చేసే కార్యక్రమం పరిశుద్ధాత్మచే నిర్వహింపబడింది (2 పేతురు 1:21). 2 పేతురు 1:20 యొక్క King James Ver-

sion) న్ను ("ఒకడు తన సొంత అర్థం చెప్పడంవలన లేఖనములోని ఏ ప్రవచనమును పుట్టదు") అనే మాటలను కొందరు తప్పుగా వ్యాఖ్యానించారు – అంటే ఒక లేఖన భాగానికి తన సొంత వ్యాఖ్యానాన్ని వ్యక్తపరచకూడదు అన్నారు. దీన్ని వారు ఉపదేశించేటప్పుడు, వారు చేయకూడని కార్యాన్నే చేస్తున్నారు. వాస్తవానికి, ప్రతి ఉపదేశకుడు తాను ఉపదేశించే లేఖన భాగామేదైనా తన సొంత వ్యాఖ్యానాన్నే యిస్తాడు – అలాగే అతడు చేయవచ్చు కూడా.

ఎజ్రాయు అతనితోడి ఉపదేశకులు బైబిలునుండి, "చదువబడుదాని గ్రహింప శక్తిగల స్త్రీ పురుషులకు" (నెహెమ్యా 8:2); "వారు దేవుని గ్రంథమును స్పష్టముగా చదివి వినిపించి జనులు బాగుగా దానిని గ్రహించునట్లు దానికి అర్థము చెప్పిరి" (నెహెమ్యా 8:8). ఉపదేశకులు అలా అర్థం చెప్పకుండ మానలేరు. వారి అక్కర ఏమంటే, వారు సరియైన అర్థాన్ని చెప్పాలి, "తమ స్వకీయ" నాశనానికిని – యితరుల నాశనానికిని దోహదం కాకుండునట్లు వారు లేఖనాలను అపార్థం కావించకూడదు (2 పేతురు 3:16). ఏదో ఒక చీలికకొరకు, "దేవుని వాక్యాన్ని అనేకులు వంచనతో బోధిస్తారు" (2 కొరింథీ. 4:2). "దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె" మేము ఉండలేదని పౌలు అంటాడు (2 కొరింథీ. 2:17). "ఏ ఒక్కని స్వయం తీర్మానాన్ని బట్టి లేఖనాలను విస్తరింప జేయకూడదు" అంటూ రోమన్ కథోలిక్కులు సహితం 2 పేతురు 1:20ని అపార్థం చేశారు.[3] వారి ఉత్తరువుచేత, రోమన్ కథోలిక్ సంఘము యొక్క అధికార పూర్వకమైన వ్యాఖ్యానం సమ్మతించబడుతుంది.

ఇంతకు పేతురు నిజంగా ఏమంటున్నాడు? లేఖన భాగము అర్థాన్ని పరీక్షించుమని అతడు చెప్పలేదు, లేఖనం ఎలా ఉనికిలోనికి వచ్చింది అనేదాన్ని గూర్చి మాత్రమే అతడు మాట్లాడాడు. లేఖకుల యొక్క సొంత ఆలోచననుండి (అతని వ్యక్తిగతమైన బిగబట్టటంనుండి [గ్రీకు: *epilusis*] ఉద్భవించింది కాదు). లేఖకుని యొక్క సొంత ఆలోచననుండి ఎన్నడును లేఖనంలోని ఏదియు రాలేదు. అయితే, రచన గావించు నట్టుగా పరిశుద్ధాత్మ మనుష్యులను ప్రేరేపించాడు. అందునుబట్టి, పేతురు ఆలోచన ఏమంటే, మానవ మూలంనుండి వచ్చినది అనేదానికి వ్యతిరేకంగా లేఖనాలు దైవ ప్రేరేపితములు అని చెప్పడమే. తనకు తానే సాటియనే స్థాయిలో పేతురు బైబిలును నిలిపాడు. అది కేవలం ఒక గ్రంథం కాదు, అది గ్రంథ రాజమే. బైబిలును అలా అర్థం చేసికొన్నప్పుడు మాత్రమే దానికి సరియైన స్థానముంటుంది, మానవ హృదయాల్లో దాని శక్తిని కలిగిస్తుంది.

పరిశుద్ధ లేఖనంలోని "ప్రతి (ఒంటరి) రచన" దైవ ప్రేరేపితమైనది (గ్రీకు: *theopneustos*) పౌలు ప్రకటించిన లేఖన భాగంలో మిక్కిలి ప్రాముఖ్యమైనది మరొకటుంది. మానవ రచనలు మానవ ప్రేరేపితములు (గ్రీకు: *anthropneustos*). నిజంగా, లేఖనాలు "ప్రేరేపితములు" అనే తర్జుమా మరికొంత కోరదగిన అంశాన్ని కలిగి ఉంటుంది. "ప్రేరేపితము" అని తర్జుమా చేయబడిన పదం లాటిన్నుండి వచ్చింది, "ఊపిరి పీల్చు" అని అర్థం. మృత గ్రంథాలలోనికి దేవుడు తన శ్వాసను విడువలేదు, కాని దేవుని శ్వాసవలన అవి ఉనికిలోనికి వచ్చాయి. అవి దేవుడు ఊదినవి. దీనికి భిన్నంగా,

మృతతుల్యమైన మట్టిలోనికి దేవుడు తన వాయువును ఊదగా, ఆదాము జీవింప నారంభించాడు; కాని ఆ విధంగా బైబిలు జీవంలోనికి రాలేదు. ఎవడిదో అయిన మృత తుల్యమైన రచనలోనికి దేవుడు తన శ్వాసను ఊది సజీవంగాను, శక్తివంతంగాను వాటిని చేయలేదు. అయితే, దేవుని ఊపిరి, పరిశుద్ధాత్మద్వారా ఆ రచనలను ఉనికిలోనికి తెచ్చి, వాటిని సజీవంగా చేశాడు, అవి ఉనికిలోనికి వచ్చినప్పుడు, శక్తివంతమైనవై యున్నాయి. అప్పుడు, 2 తిమోతి 3:16లోని *theopneustos* అనేదానికి బైబిలు "ప్రేరేపితము" అనేది సరియైన అనువాదం కాదు.

హెచ్చు స్థాయిలో, బైబిలానుసారమైన ప్రేరేపణ (అనే చాలని పదాన్ని ఉపయోగించ డానికి) అంటే దేవుని శ్వాసము. దైవ అధికారాన్ని పొందిన గ్రంథంలోని భావాల్ని తమ శ్రోతల హృదయాల్లో నాటడంలో సువార్తను ప్రకటించేవారు పరిశుద్ధ పరిచర్య జరుపుతున్నారు. "యెహోవా ఆత్మ నాద్వారా పలుకుచున్నాడు" అని బైబిలు లేఖకుల్లో ఒకడన్నాడు (2 సమూ. 23:2), "ఆయన వాక్యము నా నోట ఉన్నది."

## వ్యక్తిగతమైన దేవుడు

వాక్య సేవకుడు చర్చించడానికి తగిన వాటిలో మరొక గొప్ప అంశం వ్యక్తియైయున్న దేవుని గూర్చిన సిద్ధాంతం. మహా విశ్వం వెనుక సృష్టించగల మహత్తరమైన శక్తి ఉండడం మాత్రమేగాక, ఆ శక్తి ఒక వ్యక్తిలో నివసిస్తుంది. "చెవులను కలుగజేసినవాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా?" (కీర్తన. 94:9). మానవ వ్యక్తిత్వాన్ని రూపించినవాడు దైవికమైన వ్యక్తికంటె తక్కువై ఉండనేరడు. ఆయన యోచిస్తాడు (యెషయా 55:8); ఆయన ఎరుగుతాడు (నిర్గమ. 3:7); ఆయన జ్ఞాపకం చేసికొంటాడు (నిర్గమ. 6:5); ఆయన ప్రేమిస్తాడు (యోహాను 3:16); ఆయన కోపం కలిగియుండగలడు (కీర్తన. 103:8). నరులకుండే ఈ లక్షణాలు ఆయన యందున్నప్పటికిని, ఆయనకు రక్తమాంసాలుండవు (లూకా 24:39). ఆయన ఆత్మ (యోహాను 4:24), మరణానికి లోనయ్యేవాడు కాదు (1 తిమోతి 1:17; 6:16). జీవాన్ని ప్రేమించి, సమాధిలో అంతమొందనివాడు, తన సృష్టికర్త (ప్రసంగి 12:1) తనకు శాశ్వత రక్షకుడైయుంటాడని ఆనందించగలడు (1 తిమోతి 1:1). "భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని అభినందించే మర్త్యుడు తన హృదయ అంతరంగంలోనుండి పాడవలసియుంటాడు (ప్రకటన 4:8). వాక్యాన్ని ప్రకటించేవాడు తన శ్రోతలకు పరలోకపు తండ్రిని పరిచయం చేసే ఎక్కువైన సమాచారాన్ని తెచ్చి, వారు ఆయనతో ఉండకోరేలా చేయాలి.

## దేవుని కుమారుడు

పౌలు తిమోతికి యిచ్చిన ఆజ్ఞను ఆచరణలో పెట్టేవారిచే విస్తరించి చర్చించబడే అంశం నరులకంటే అతి సుందరుడైయుండి, ఎవని పెదవుల మీద దయారసము పోయబడియున్నదో ఆయనను గూర్చినది (కీర్తన. 45:2). తండ్రి బాగా ఆనందించి, ప్రేమించే వ్యక్తి ఈయన (మత్తయి 3:17). పాత నిబంధన ప్రవచనాల నెరవేర్పుతో

యేసు యొక్క దేవత్వాన్ని గూర్చిన రుజువులు మొదటిగా వస్తాయి (అపొ. 17:2, 3), ఆయన జన్మకు అవి వందలకొలది సంవత్సరాలకు ముందు వ్రాయబడ్డవి. సాటిలేని ఆయన ప్రసంగాలు రెండువేల సంవత్సరాలకు ముందు ఆయన శ్రోతలను ఆశ్చర్య చకితులనుగా చేశాయి (మత్తయి 13:54), మరియు వాటికి సాటియైనవి యింకను ప్రత్యక్షం కాలేదు. ఆయన స్వార్థ రాహిత్యత; ఆయన తన్ను తాను రిక్తునిగా చేసికొన్నది; దయగల ఆయన హృదయము; స్త్రీలయెడల ఆయన సానుభూతి, చిన్నబిడ్డలను ఆయన లక్ష్యపెట్టడం, పాపులకు, సమాజంచే నెట్టివేయబడినవారి పట్ల ఆయన ఉపకారం యింకా ఆయన కనుపరచిన యితర విశేష గుణాలు యేసు యొక్క "ప్రశస్తమైన విలువను" గుర్తించేలా చేస్తాయి (1 పేతురు 2:6, 7). దీనమనస్సుగల నజరేయుని ఎంత ఎక్కువగా ప్రకటించితే, "యేసునందు మనకెట్టి స్నేహితుడున్నాడు!" అంటూ జనులు అంత ఎక్కువగా చెప్పుతారు.

### రక్షణ సంకల్పము

బైబిలు దైవ ప్రేరేపణకు, దైవ సత్యానికి, యేసు దేవత్వానికి ఎంత గట్టిగా పునాదులు వేసినా, సువార్త రక్షణ సంకల్పాన్ని గూర్చి ప్రకటించనట్లయితే, సువార్తికుడు కేవలం సమయాన్ని వ్యర్థం చేసినవాడైయుంటాడు. వ్యక్తిగతమైన దేవుని, దైవమానవుడైయున్న యేసును ఆత్మ ఊదిన బైబిలునందు తెలిసికొని, తన పాపములనుండి తానెలా రక్షింపబడతాడో అది ఎరుగనట్లయితే, అది అతనికి సహాయం చేయలేదు. యేసు ఈ లోకానికి రక్షించవచ్చిన మాట వాస్తవమేగాని (లూకా 19:10; 1 తిమోతి 1:15), షరత్తులు లేకుండ ఆయన రక్షించడు (లూకా 6:46). అనేకులు నశించిపోతారు గనుక (మత్తయి 7:13, 14), పాపులు రక్షింపబడేది ఎలాగో ఆత్మలను ప్రేమించే సువార్తికుడు ఆ సంగతులను చెప్పడానికి ఎల్లప్పుడు మెలకువగా ఉండాలి.

రక్షణ సంకల్పంలోని అయిదు మెట్లను శాసన బద్ధత అని కొందరు ఖండిస్తారు, కాని వారు ఆత్మలను రక్షించడానికి సహాయపడరు. కొందరు ఒప్పుకోలు కేవలం తమ పెదవులతోనే చేసేది వాస్తవం, తడిగా మారడానికే కొందరు ముంచడం పొందడం వాస్తవం. ఏదియెలాగున్నా, వాస్తవమేమంటే, ఆయన అంగీకారం పొందడానికిగాను అయిదు మానవ మెట్లను దేవుడు కావాలని కోరుతున్నాడు. యేసే రక్షణ మార్గమై ఉన్నాడని కొందరు అంటూ, ఆ ప్రయోగాన్ని తప్పుగా ఉపయోగిస్తున్నారు. యేసే మార్గమై ఉన్నాడంటే, దేవుని సంకల్పంలో ఆయన ప్రధాన పాత్రధారియైయున్నాడు (యోహాను 14:6); అయితే యేసు మాత్రమే ఎవర్ని రక్షింపడు. జీవము విశ్వసించిన వారియందును, ఉగ్రత అవిశ్వాసియందును ఉన్నట్టు సంకల్పం సూచించింది (యోహాను 3:36). ఆయన విధేయులను మాత్రమే రక్షిస్తాడు (హెబ్రీ. 5:9), విధేయతనేది ఒకదాని వెంట మరొకటి జరిగేదైయుంది.

మొదటి మెట్టు ప్రకటింపబడిన వాక్యాన్ని వినడం, కొందరికి వినుటకు చెవులు మందమైయుంటాయి (మత్తయి 13:15), గనుక ఎన్నడు రక్షింపబడరు. "చెవిగలవాడు వినునుగాక" (మత్తయి 13:9). తమ చెవులను మూసికొన్నవారికి ప్రభువైన యేసు

యొక్క శక్తి సైతం రక్షింపనేరదు (అపొ. 7:57).

రెండవ మెట్టు, యేసునుగూర్చిన సందేశాన్ని స్థిర హృదయంతో నమ్మడం, ఆయన "మనతో ఉన్న దేవుడు," ఇమ్మానుయేలు, సహోదరునికన్న ఎక్కువగా అతికియుండు స్నేహితుడు (అపొ. 16:31; యోహాను 20:30, 31). "విశ్వాసం మాత్రమే" క్రైస్తవున్నే కాని (యాకోబు 2:24) లేక క్రైస్తవేతరున్నే కాని (యోహాను 12:42) ఎన్నడు రక్షించలేదు. రెండవ మెట్టు అవసరం (యోహాను 8:24), కాని కేవలం అది మాత్రమే అవిశ్వాసము కంటే చెడ్డది.

మూడవ మెట్టు హృదయంలో ఉన్నదానిని మాటలతో తెలపడం: "యేసు క్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నాను" (అపొ. 8:37; 1 యోహాను 4:15; మత్తయి 16:16ను చూడు). ఒక పాపి "మంచి ఒప్పుకోలును" ఒప్పుకున్నప్పుడు (1 తిమోతి 6:13), ఆ పాపియొక్క పేరును ఆయన తండ్రితో ఒప్పుకొంటాడు (మత్తయి 10:32). తమ నోటితో యేసు ప్రభువని ఒప్పుకొనడానికి (రోమా 10:9, 10) నిజ విశ్వాసులు సిగ్గుపడరు (మార్కు 8:38), భయపడరు కూడా (యోహాను 12:42).

నాల్గవ మెట్టు ఒకడు తన మనస్సును మార్చుకొనడం, ఈ కార్యాన్ని సాధారణంగా మారుమనస్సు అని పిలుస్తారు. యేసునందలి తన నూతన విశ్వాసంవలన అతని ఆలోచనల్లో మార్పు కలుగుతుంది. గతంలో అతనికి ఉన్న నమ్మకాలు (డబ్బుకో, విగ్రహాలకో, మహమ్మదుకో) వదులుకుంటాడు, యేసును తన జీవితపు ప్రభువుగా చేసికొంటాడు. దైవ చిత్తానుసారమైన దుఃఖంవెంట మారుమనస్సు వస్తుంది (2 కొరింథీ. 7:10). అది మనస్సు మార్పు (గ్రీకు: *metanoia*), దాని వెంట స్థిరమైన తీర్మానం వస్తుంది (మత్తయి 3:8). బైబిల్లో బహు కష్టతరమైన ఆజ్ఞ యిది.[4] పశ్చాత్తాపం లేకుండ ఒకడు విశ్వాసం కలిగియుండడం విదితమనేది వాస్తవమే గనుక రక్షణ సంకల్పంలో యిది ప్రత్యేకమైన మెట్టుగా ఉంది (యాకోబు 2:18–20). దయ్యాలు నమ్ముతాయి, కాని వాటి మనస్సులను గాని లేక ప్రవర్తననుగాని మార్చుకోలేవు; అవి మారుమనస్సు పొందవు. "Repent" అనే ఆంగ్ల పదం (*repoenitere* అనే లాటిన్ పదంనుండి వచ్చింది, "దుఃఖపడడం") పరిశుద్ధాత్మచే ఉపయోగింపబడిన (గ్రీకు: *metanoeson*, "మనస్సు మార్చుకో, మానసిక దిక్కును వెనుకకు త్రిప్పుకో") పదానికి సరియైన తర్జుమా కాదు. నిజమైన మారుమనస్సుకు (*metanoia*) దుఃఖంకంటె ఎక్కువ కావలసియుంటుంది.

అయిదవ మెట్టు నీటిలో ముంచడం పొందడం (అపొ. 10:47, 48). తనంతట అదే బాప్తిస్మం ఏ విలువ లేనిదైయుంటుంది, కనీసం శరీర మాలిన్యాన్ని కూడా అది తీసివేయలేదు (1 పేతురు 3:21). ఏదియెలాగున్నా, దేవుని సంకల్పంలో, అది అతి ప్రాముఖ్యమైనది. క్రీస్తులోనా లేక వెలుపలనా అనే వ్యత్యాసాన్ని అది చేస్తుంది (గలతీ. 3:27), క్రీస్తు శరీరమునకు వెలుపలనా లేక లోపలనా (1 కొరింథీ. 12:13). బాప్తిస్మం లేకుండ పాపక్షమాపణలేదు (అపొ. 2:38), కాని ఆయన ఆజ్ఞకు లోబడుటద్వారా ఆత్మ పవిత్రపరచబడుతుంది (1 పేతురు 1:22). ముంచడం పొందకుండ ఒకడు క్రొత్త జన్మను సంపూర్తి చేసినవాడుకాడు (యోహాను 3:5). ఈ పునర్జన్మ సంబంధమైన స్నానము (తీతు 3:5) హృదయంలోనుండి పొర్లిరావాలి (రోమా 6:17); లేనట్టయితే అది కేవలం

వేషధారణతోకూడిన కర్మకాండయే ఔతుంది. లోకానికి సంఘానికి మధ్య అది వేరు చేసే గీతయైయుంది. అంధకార సంబంధమైన అధికారమునుండి దేవుని ప్రియకుమారుని యొక్క రాజ్యమునకు జరిగే మార్పైయుంది (కొలస్సీ. 1:13). క్రీస్తునందలి విశ్వాసానికి వచ్చిన తరువాత, తాను ముంచడం పొందేవరకు అన్నపానాలు పుచ్చుకొనడానికి కూడా సమయం తీసికోనంత ప్రాముఖ్యమైనదని బాప్తిస్మాన్ని చూపని అపొస్తలుల కార్యపు ఉదాహరణ ఏదియు లేదు. ఒక వ్యక్తి విశ్వాసియైన గడియలోనే బాప్తిస్మం జరిగింది (అపొ. 16:33). బాప్తిస్మం పొందింది క్రైస్తవులుకారు, పాపులే. జనులను క్రైస్తవులనుగా చేసింది బాప్తిస్మమే.

రక్షణ సంకల్పంలో పాపులు అనుసరించవలసిన అయిదు మెట్లు, యోగ్యతా క్రియలు కానేరవు. అవి ఒకనికి రక్షణను సంపాదించిపెట్టలేవు. క్రీస్తు రక్తం మాత్రమే పాపాలను కడిగివేయజాలినది (ప్రకటన 1:5, 5:9, 10), అయితే ఆ అయిదు మెట్లతో విధేయత చూపకుండ ఒక పాపి యొక్క పాపాలను రక్తం కడిగివేయదు (అపొ. 22:16 చూడు). ఈ మెట్లు ఒకదానివెంట ఒకటి చెప్పకపోయినా, ఈ అయిదింటిలో దేనిని తెలుపకపోయినా సువార్తికుడు దేవుని సంకల్పమంతయు ప్రకటించువాడుగాక, ప్రజలను త్రోవ తప్పించువాడై యుంటాడు.

**సంఘము**

క్రీ.శ. 62 ప్రాంతంలో పౌలు ఎఫెసీ సంఘానికి ఒక ఉత్తరం వ్రాశాడు. ఆ పత్రిక బాగా గౌరవింపబడి భద్రంగా దాచబడినదిగా ఉండాలి. ఒక విధమైన సంఘపు లైబ్రెరీలో అది ఉంచబడి, క్రీ.శ. 63వ సంవత్సరంలో తిమోతి స్థానిక సువార్తికుడుగా వచ్చినప్పుడు అతడు చదువుకొనడానికి అందుబాటులో ఉండియుండవచ్చు. ఆ ఉత్తరం చదివిన ఎవడైనా, దేవుని అంచనాలో సంఘం ప్రాముఖ్యమైనదనే నిర్ణయానికి వచ్చి చేరుకుంటాడు. నిత్యత్వంలోనే సంకల్పించబడిన సంస్థగా సంఘం పౌలు మాటల్లో చిత్రింపబడింది (ఎఫెసీ. 3:11). క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెగా (ఎఫెసీ. 5:25, 26) అప్పుడే అది రూపింపబడింది. ఉత్తరం చదివిన పిమ్మటను, వాక్యాన్ని ప్రకటించుమని హెచ్చరింపబడిన మీదటను, తిమోతివంటి సువార్తికుడు క్రీస్తు సంఘాన్ని ఘనపరచే ఆలోచనలతో పొర్లిపారుతూ ఉంటాడు. వాక్యాన్ని ప్రకటించే ఎవడును సంఘాన్ని తగ్గించలేడు.

తన సంఘాన్ని రక్షించడానికి క్రీస్తు వస్తుండగా (ఎఫెసీ. 5:23), సంఘంలో బ్రతికి, అందులోనే మరణించునట్లు జనులకు ఉద్దేశం కలిగించడానికిగాను జనులను ప్రేమించే సువార్తికుడు తనకు సాధ్యమైనదంతా చేస్తాడు. సంఘం తనంతట తానే రక్షించలేదన్న మాట సత్యమే. క్రీస్తే రక్షకుడైయున్నాడు, సంఘము రక్షింపబడినవారితో కూడినదైయుంది. అనుదినము, రక్షణ సంకల్పంలోని అయిదు మెట్లకు లోబడిన ప్రతిపాపియు రక్షింపబడిన వ్యక్తియై, అలాటి కార్యములే చేసిన జనులతో కూడా చేర్చబడతాడు (అపొ. 2:47). విశ్వాసమందు స్థిరపడి, సువార్తవలన కలుగు నిరీక్షణనుండి తొలిగిపోక ఉన్నవారు ప్రభువు ప్రత్యక్షమయ్యే దినాన పరలోకానికి కొనిపోబడతారు (కొలస్సీ. 1:23).

క్రొత్త నిబంధనలో, రక్షింపబడిన జనుల సముదాయాన్ని క్రీస్తుయొక్క గొర్రెల దొడ్డియని

(యోహాను 10:16), క్రీస్తు శరీరమని (కొలస్సీ. 1:13), క్రీస్తు రాజ్యమని (కొలస్సీ. 1:13), దేవుని కుటుంబమని (గలతీ. 3:26; రోమా 8:29) పోల్చడం జరిగింది. బైబిలు ప్రకారం మాట్లాడితే, ఉనికిలో ఉన్న వాస్తవ సంఘాల సంఖ్యను (స్థానిక సంఘాలు కావు) "క్రీస్తు మంద"ల, "క్రీస్తు శరీరా"ల, "క్రీస్తు రాజ్యా"ల, "క్రీస్తు కుటుంబా"ల, సంఖ్యగా లోకమంతటా కనుగొనవచ్చు. ప్రభువు సంఘంలోని అనేకమంది సభ్యులు దేశములన్నిటిలో చెదరినవారైయున్నను, ఒకే ఒక్క శరీరం ఉంది (1 కొరింథీ. 12:20 చూడు).

క్రొత్త నిబంధన సంఘము పేరులేని సంస్థయైయుండి. ఆంగ్ల భాషలోని బైబిల్లో "సంఘము" లేక "సంఘములు" అని కన్పించే 112 సంఘటనలలో, తొంబైయయిదు పర్యాయములు కేవలం "సంఘము" లేక "సంఘములు" అని పిలువబడింది. పన్నెండు సార్లు అది "దేవుని సంఘమని" పిలువబడింది, ఆ ప్రయోగం స్వంతగాని తనాన్ని సూచిస్తుంది. "క్రీస్తు సంఘములు" అనేది ఒక్కసారి కన్పిస్తుంది (రోమా 16:16). ఒకసారి "నా సంఘము" అని యేసు ప్రభువు పిలిచాడు (మత్తయి 16:18). దాని సభ్యత్వం కలిగియున్న జనులను వర్ణించడానికిగాను (అన్యజనులు, పరిశుద్ధులు, ప్రథమ ఫలములు) అనేవి లేఖనంలో కన్పించే మిగిలిన సంభవాలకు సరిపోతాయి (రోమా 16:4; 1 కొరింథీ. 14:33; హెబ్రీ. 12:23). సంఘానికి ఏ పేరునూ పెట్టబడలేదు. దానికి పేరు పెట్టడంతో అతడు దానిని మతశాఖగా చేస్తున్నాడు. వ్యక్తిగతమైన సభ్యులు క్రీస్తు నామాన్ని ధరించుతారు (1 పేతురు 4:16), "క్రైస్తవుడనే పేరు," కాని ఆయన సంఘాన్ని క్రైస్తవ సంఘమని క్రొత్త నిబంధన లేఖకులు దానికెన్నడును పేరు పెట్టలేదు. ఎవడైనను మాట్లాడితే, అతడు దేవోక్తులవలె మాట్లాడాలి (1 పేతురు 4:11). "క్రీస్తు సంఘముల సంఘము," "క్రీస్తు సంఘము యొక్క స్థానిక సంఘము," "కీస్తు సంఘము యొక్క సువార్తికులు" లేక "నేను క్రీస్తు సంఘస్థుడను" అని మనలో ఎవడును మాట్లాడక ఉందాం. "పవిత్రమైన పెదవుల" కొరకు ప్రయాసపడుచు "యేకమనస్కు"లమై ఆయనను సేవింతము గాక (జెఫన్యా 3:9).

**ఆరాధన**

ఆరాధనను గూర్చి దైవజనుడు వాక్యమును ప్రకటించుమనే ఆజ్ఞను అనుసరించాలి. తెలియని ఆరాధన, వ్యర్థారాధన, స్వేచ్ఛారాధన, సత్యారాధన అని నాలుగు రకాలైన ఆరాధనలున్నట్టు అతనికి తెలియాలి. ప్రతిమలను, విగ్రహములను పూజించేవారు (అపొ. 17:22, 23; 1 కొరింథీ. 8:5, 6) తెలియని ఆరాధన చేస్తున్నారు. నిజదేవుని ఎరిగియుండియు ఒకడు వ్యర్థారాధన చేస్తూ ఉండవచ్చు (మత్తయి 15:9). మనుష్యుల కట్టడలను దైవోపదేశములని అనుసరించునది వ్యర్థారాధనయని ప్రభువు నిర్వచించాడు. చేతులు కడుగుకొనడం, కాళ్లు కడుగుకొనడం, పరిశుద్ధమైన నీళ్ల పల్లెములో వ్రేళ్లు ముంచడం, సిలువ గుర్తును చేయడం, మరియ, యేసు అనే విగ్రహములయొద్ద మ్రొక్కడం, సంగీత వాయిద్యాలు వాయించడం, నాట్యమాడడం, మారిజూనా పొగ త్రాగడం వంటివాటి ద్వారా జనులు వ్యర్థారాధన చేయబూనారు. స్వేచ్ఛారాధనలో కొన్ని భోజన పదార్థాలను మానుకొనడానికి గట్టి తీర్మానం, లేదా దేహ శిక్ష విషయంలో తమ్మును తాము

కొట్టుకొనడంవంటి కార్యాలను చేస్తారుగాని, దేవుడు కోరేది అది కాదు (కొలస్సీ. 2:20-22). సత్యారాధనలో రెండు విషయాలున్నాయి: అది ఆత్మతో అయ్యుండాలి, సత్యముతోను అయ్యుండాలి (యోహాను 4:24).

సత్యము ప్రకారమైన ఆరాధన వాక్యానుసారమైనదైయుండాలి (యోహాను 17:17). వాక్యము ఆరాధనలో అయిదు కార్యాలను నియమించింది (అపొ. 2:42; ఎఫెసీ. 5:19). అవి: వాక్య పఠనం (కొలస్సీ. 4:16), కానుకలు సమర్పించడం (2 కొరింథీ. 9:27), రొట్టె విరచడం (1 కొరింథీ. 11:23-26), ప్రార్థించడం ( 1 తిమోతి 2:1), కీర్తనలు పాడడం (ఎఫెసీ. 5:19; హెబ్రీ. 13:15). "సత్యవాక్యములో ఉన్నదానికి" బదులు సత్యమనే దాన్ని "చిత్తశుద్ధి" అని నిర్వచించినప్పుడు, మనుష్యుల ఏ సిద్ధాంతమయినా అంగీకరించ బడుతుంది! దేవుని యొక్క సత్య ఉపదేశాన్ని ఎరుగకుండ నిష్కపటంగా ఎవని లేక ఏ మనిషి సిద్ధాంతాన్నైనా అనుకరించవచ్చుననియే గదా దాని భావం. ఆరాధనలో మనుష్య సిద్ధాంతాలు వ్యర్థమైనవి గనుక (మత్తయి 15:9), "సత్యము" అని యోహాను 4:24లోని పదం, సత్యవాక్యమునందు వ్రాయబడియున్నట్టు కనుగొనడానికి పరిమితి చేస్తుంది (యోహాను 17:17).

సరియైన స్వభావంతో జరిగించే ఆరాధన (ఆత్మతో జరిగించే ఆరాధన) పెదవులతో ఘనపరచడాన్ని దూరం చేస్తుంది (మత్తయి 15:8), అది లేఖనాలు చదవడం విషయంలోనే గాని, ప్రార్థించుట లేక పాడుటలోనేగాని (1 కొరింథీ. 14:15) ఈ కార్యం జరుగుతుంది. ప్రభురాత్రి భోజనంలో పాలుపొందేటప్పుడు, ప్రభువు శరీరమని వివేచింపనివాడు సరియైన స్వభావంతో ఆరాధించేవాడు కాదు; దానికి బదులు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు (1 కొరింథీ. 11:27-29). హృదయ స్పందనకు ప్రతిగా సమర్పింపబడని ఒకని (డబ్బు) కానుక తనయొద్దనే ఉంచుకొనవచ్చు (2 కొరింథీ. 9:7); అతడు సరియైన ఆత్మతో ఆరాధించడంలేదు.

పౌలు ఆజ్ఞకు నమ్మకంగా ఉండగోరిన దేవుని సువార్తికుడు, దేవతయనబడ్డ దేన్ని కొలిచినా అంగీకరింపబడదని, నిజదేవుని వైపు జరిగించే ఆజ్ఞాపూర్వకం కాని ఆరాధన అంగీకరింపబడదని, జనులకు స్పష్టపరచాలి. సత్యారాధనకును, అబద్ధపు ఆరాధనకును మధ్య దేవుడే తీర్పు తీర్చువాడైయుంటాడు.

**కుటుంబం**

"దైవ సంతతి" కావాలని కోరుకున్న పరిశుద్ధుడైన తండ్రి కోరిక (మలాకీ 2:15), ఆదాము కొరకు ఒక భార్యను, హవ్వకొరకు ఒక భర్తను నిర్మించేలా చేసింది. విడాకులను దేవుడు అసహ్యించుకుంటాడు (మలాకీ 2:14-16), జంటను దేవుడు ఎంతటి ఏకంగా బంధించాడంటే ఒకే ఒక పాపము ఆ బంధాన్ని విడదీయగలదన్నట్టు దేవుడు గుర్తించాడు (మత్తయి 19:9). వేరు వివాహం చేసికొనడానికి, కొట్లాటో, త్రాగుబోతుతనమో, పొసగనితనమో, విడిచిపెట్టడమో మరొక వివాహాన్ని ఆరంభించడానికి హేతువై యుండకూడదు. పౌలుయొక్క ఆజ్ఞకు నమ్మకంగా ఉండే సువార్తికుడు లేఖన విరుద్ధమైన వివాహాలకు విరోధంగా ప్రకటించవలసినవాడైయుంటాడు.

ఒక జంట వ్యభిచారంలో జీవిస్తుంటే, బాప్తిస్మం ఆ పాపాన్ని పవిత్రపరచి పరిశుద్ధంగా చేయదు అతడు జారత్వం జరిగించినందుకు విడిచిపెట్టబడినవాడైతే, అతన్ని ఎవరు పెండ్లాడినా, అతనితో వ్యభిచరించినట్టే అవుతుంది. ఒక వేళ బిడ్డలున్నా, బాప్తిస్మానికి ముందుగా వివాహపు ప్రమాణాలు జరిగినా, వివాహ విషయంలో అవి దేవుని చట్టాలను మార్చజాలవు. అగ్ని గుండంలో పడవేయబడడానికి జారత్వం తగినదే అయ్యున్నట్టు దేవుడు తీర్మానించాడు (గలతీ. 5:19, 21; ప్రకటన 21:8). ఏ మానవుని ఆశకు అనుకూలంగా సత్యవాక్యాన్ని మలచడానికి దైవజనులు సాహసింపకూడదు.

**ఆసక్తి**

వివాహ విషయంలో ప్రభువు చట్టాలను, రక్షణ సంకల్పాన్ని, సిద్ధాంతం విషయంలో ప్రతి పాయింటులో ఒక సువార్తికుడు గట్టిగా చేపట్టినా, సోమరి క్రైస్తవులను ఆగని ఆసక్తితో పని చేసేలా పురికొల్పక పోయినట్టయితే, వాక్యమును ప్రకటించుము అనే ఆజ్ఞను అతడు సరిగా నెరవేర్చనివాడైయుంటాడు (1 కొరింథీ. 15:58). ఉత్సాహము లేని క్రైస్తవులు క్రీస్తు ప్రభువుకు అసహ్యం పుట్టిస్తారన్న సంగతిని దైవజనుడు స్పష్టంగా తెలపాలి (ప్రకటన 3:16). మేలైనది చేయనెరిగియు అలాగున చేయనివానికి పాపము కలుగును (యాకోబు 4:17). జ్ఞానము తక్కువైయుండి ఎక్కువ ఆసక్తిగలవారు, ఎక్కువ జ్ఞానముండి ఆసక్తిలేనివారి కంటే తీర్పు దినాన మేలుగా ఉంటారు (లూకా 12:47, 48). “నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలోనుండి లెమ్ము” (ఎఫెసీ. 5:14).

## ముగింపు

“వాక్యమును ప్రకటించుము” అని తిమోతికి పౌలుచే యివ్వబడిన దానికంటే ముఖ్యమైన ఏ సవాలు ప్రతిపాదింపబడలేదు. (1) వాక్యమును విశ్వసించునట్లును, (2) వాక్యమునకు విధేయులమగునట్లును, మరియు (3) వాక్యమును వ్యాపింప జేయునట్లును దేవుడు మనలో ప్రతి ఒక్కరికి సహాయము చేయునుగాక.

---

సూచనలు

[1]క్రిసోస్టమ్ యొక్క భోగట్టా ప్రకారం నీరోయొక్క అందమైన యజమానురాలిని పౌలు క్రీస్తులోనికి మార్చినట్టు ఒకడు నమ్మినట్టయితే యిదీ విషయం. “అపవిత్రమైన ఆ సంబంధాన్ని ఆమె నిరాకరించినందున, దానిని పసిగట్టిన నియంత అపొస్తలుని మీద పగతీర్చుకొనడానికి అతని చంపనాజ్ఞాపించాడు” (David Smith, *The Life and Letters of St. Paul* [NewYork: Harper & Bros., n.d], 639). [2]క్రీస్తు మాటలు ఎర్ర అచ్చులో వేసిన ముద్రణ – బైబిల్లోని ప్రతిమాట క్రీస్తుది కాదనే భావాన్ని కలిగిస్తుంది. [3]ఆక్స్‌ఫర్డ్ పండితులు Douai College in Flanders, in 1568లో కథోలిక్ తర్జుమా యొక్క పొజిషన్ అది. [4]J.W. McGarvey, “Repentance,” in *McGarvey’s Sermons* (Delight, Ark.: Gospel Light Publishing Co., 1975), 97-98.